## ప్రమాదరహిత డిపోగా తీర్చిదిద్దాలి

**- పరిగి డిపో మేనేజర్ కరుణశ్రీ**



ఉద్యోగులనుద్దేశించి మాట్లాడుతున్న ఆర్టీసీ డిపో మేనేజర్ కరుణ శ్రీ

పరిగి, జనవరి 4: పరిగి ఆర్టీసీ డిపోను ప్రమాద రహిత డిపోగా తీర్చిదిద్దాలని డిపో మేనేజర్ కరుణశ్రీ సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా శనివారం ఉదయం పరిగి డిపోలో ఉద్యోగులతో నిర్వహించిన సమావేశంలో డిపో మేనేజర్ కరుణ శ్రీ మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, వాహనాలు ఓవర్‌టేక్ చేసే సమయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఈ సంవత్సరం ఒక్క ప్రమాదం లేకుండా ప్రమాద రహిత డిపోగా పేరు తీసుకురావాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ సోమ్లనాయక్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# తండాలకు బీటీ రోడ్లు

పరిగి, జనవరి 4 : గిరిజన తండాలకు బీటీ రోడ్ల నిర్మాణంతో మరింత అభివృద్ధి జరుగుతుందని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. శనివారం పరిగి మండలంలోని షోండేపూర్‌తండా నుంచి సువాలి తండాకు రూ.కోటి 89లక్షలతో, సుల్తాన్‌పూర్ నుంచి సుల్తాన్‌పూర్ తండాకు రూ.2.10కోట్లతో, ప్రధాన రోడ్డు నుంచి రాంరెడ్డిపల్లి వరకు రూ.కోటి 10లక్షలతో, నజీరాబాద్ నుంచి కాళ్లాపూర్‌తండా వరకు రూ.కోటి 47లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం గిరిజన తండాలకు బీటీ రోడ్డు నిర్మాణాలకు నిధులు మంజూరు చేసిందన్నారు. తండాల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుందని చెప్పారు.

**వంద పడకల దవాఖాన నిర్మాణానికి టెండర్లు**

అలాగే పట్టణంలో వంద పడకల దవాఖాన నిర్మాణానికి ప్రభుత్వం టెండర్లు పిలిచిందని ఎమ్మెల్యే తెలిపారు. శనివారం సర్కారు దవాఖానలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.26కోట్లతో వంద పడకల దవాఖాన నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. తద్వారా పరిగి ప్రాంత ప్రజలకు మరింత మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించి త్వరలోనే శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. పరిగి-షాద్‌నగర్ రోడ్డును నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి రూ.120కోట్లు, పరిగి-వికారాబాద్ రోడ్డును నాలుగులైన్ల రోడ్డు నిర్మాణానికి రూ.120కోట్లు, గడిసింగాపూర్ నుంచి రంగారెడ్డిపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ.100కోట్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్రమంలో డీసీహెచ్‌వో డాక్టర్ ప్రదీప్, మార్కెట్‌కమిటీ చైర్మన్ పరశురాంరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



సుల్తాన్‌పూర్ నుంచి సుల్తాన్‌పూర్‌తండాకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

## పేదల సంక్షేమమే లక్ష్యం

వికారాబాద్, జనవరి 4: పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం పని చేస్తానని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని వారికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వికారాబాద్ నియోజకవర్గానికి మొదటి విడుత 12 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు తెలిపారు వికారాబాద్ జిల్లా కేంద్రంలోని మార్కెట్‌కమిటీ భవన ఆవరణలో రూ. 70 లక్షల వ్యయంతో చేపట్టే పనులకు ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ కిషన్ నాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ మంజులా రమేశ్, ఫ్లోర్ లీడర్ సుధాకర్‌రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగపాణి, ఆర్డీవో వాసుచంద్ర, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, మార్కెట్ కమిటీ పర్సన్ ఇన్‌చార్జి ఎండి రియాజ్, కార్యదర్శి ఎండి ఫసీయుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

**మర్పల్లి:** నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంతో పాటు సంక్షేమానికి కృషి చేస్తానని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ ఆవరణలో మండలంలోని వివిధ గ్రామాల 45 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులతో పాటు 15 సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. అనంతరం తుమ్మలపల్లి గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ మల్లేశ్ యాదవ్, తహసీల్దార్ మునిరొద్దీన్, మండల నాయకులు సురేశ్ యాదవ్, కృష్ణారెడ్డి, రాములు యాదవ్, రామేశ్వర్, ఎం సురేశ్, సలీం, ఖలీమొద్దీన్, గణేశ్, తుమ్మలపల్లి పాండు తదితరులు పాల్గొన్నారు..

## ఉత్తమ సేవలకు తగిన గుర్తింపు ఉంటుంది



బదిలీపై వెళ్లిన ఎంఈవో హరిశ్చంద్రను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

పూడూరు, జనవరి 4 : ఉద్యోగులకు బదిలీలు తప్పవని మాజీ ఎంపీపీ మల్లేశం పేర్కొన్నారు. శనివారం పూడూరు మండల కేంద్రంలో బదిలీపై హైదరాబాద్ వెళ్లిన ఎంఈవో హరిశ్చంద్రకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఎంఈవో సాయిరెడ్డి అధ్యక్షతన ఉపాధ్యాయులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడు సంవత్సరాల పాటు మండల విద్యాధికారిగా పనిచేసి నాయకుల, ఉపాధ్యాయుల మన్ననలు పొందారని గుర్తు చేశారు. మండల ఎంఈవోగా ఉంటునే బడుగు బలహీన వర్గాల పిల్లల అభివృద్ధికి కృషి చేసేవారని వివరించారు. అనంతరం హరిశ్చంద్రను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో సొసైటి చైర్మన్ సతీష్‌రెడ్డి, ఎంపీడీవో పాండు, ఆయా ఉపాధ్యాయ సంఘాల నాయకులు మండల వి. శివకుమార్, ప్రధాన కార్యదర్శి ప్రవీన్, అంజిలయ్య, జహంగీర్, ప్రసాద్ కుమార్,ప్రవీణ్ కుమార్, మహిపాల్, సునంద, నర్సింహారెడ్డి, హెచ్‌ఎంలు వెంకటయ్య, రత్న, మహేందర్‌రెడ్డి, సురేందర్, షకీల్, సీహెచ్. నర్సింహా, రవి తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు వాటర్‌బాటిల్స్ అందజేత



విద్యార్థులకు వాటర్ బాటిల్స్ అందజేస్తున్న ఎంఈవో గోపాల్

పరిగి, జనవరి 4: పరిగి ప్రభుత్వ జూనియర్ కళాశాల 1996-97 బ్యాచ్ ఇంటర్మీడియెట్ పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో శనివారం పరిగి మండలం సాలిప్పులబాటతాండ ప్రాథమిక పాఠశాలలో 48 మంది విద్యార్థులకు వాటర్‌బాటిల్స్, పెన్నులు, పెన్సిల్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో గోపాల్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు సహాయ పడడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అనంత్‌రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాకేశ్, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు బుగ్గయ్య, ఉపాధ్యాయులు ఖదీర్, నర్సింహులుగౌడ్, పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు వెంకటేశ్‌గౌడ్, యూసుఫ్‌అలీ, గౌస్‌పాషా, కృష్ణ, సాయిలయ్య, సతీష్, మోహన్, శ్రీశైలం పాల్గొన్నారు.

## నేడు ముగ్గుల పోటీలు

పరిగి, జనవరి 4: పరిగి పట్టణంలోని మార్కెట్‌యార్డులో ఆదివారం ఉదయం 10 గంటలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు పూడూరు మాజీ జడ్పీటీసీ మలిపెద్ది మేఘమాల ఒక ప్రకటనలో తెలిపారు. ముగ్గులు వేసేందుకు గంట సమయం ఇవ్వనున్నారు. విజేతలకు మొదటి బహుమతి రూ.5000, ద్వితీయ రూ. 3000, తృతీయ రూ.2000 నగదు అందించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. మహిళలు పెద్ద ఎత్తున ఈ ముగ్గుల పోటీలలో పాల్గొనాల్సిందిగా ఆమె కోరారు.

## దవాఖానపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

వికారాబాద్, జనవరి 4 : మహిళ మృతికి కారణమైన మల్టీస్పెషాల్టీ హాస్పిటల్ యజమాన్యం, డాక్టర్ పైన క్రిమినల్ కేసులు నమోదు చేసి హాస్పిటల్ ను సీజ్ చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మహేందర్, మల్లేష్ డిమాండ్ చేశారు. శనివారం వికారాబాద్ డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఆయనను కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిగి పట్టణ కేంద్రంలో సాధన మల్టీ స్పెషాల్టీ దవాఖానలో మహిళకు సరైన వైద్యం అందక డాక్టర్ల నిర్లక్ష్యంతో మరణించినట్లు ఆరోపించారు.. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాములు, నాయకులు నర్సింహులు, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## శ్రద్ధగా చదువుకొని ఉన్నతస్థాయికి చేరుకోవాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న దిశా అడ్వైజరీ కమిటీ సభ్యుడు డాక్టర్ జానకీరాం

కులకచర్ల, జనవరి 4: మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను దిశా అడ్వైజరీ కమిటీ సభ్యుడు డాక్టర్ జానకీరాం సందర్శించారు. విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉన్నత స్థాయి చేరుకో వాలన్నారు. బాలికల రక్షణకు ప్రభుత్వాలు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటాయని తెలి పారు. బాలికల విద్యతోనే సమాజంలో మార్పులు వస్తాయన్నారు. విద్యార్థులతో పాఠశాలలో అందిస్తున్న భోజనం, వసతుల గురించి అగిడి తెలుసుకున్నారు. నాణ్యమైన భోజనాన్ని , విద్యను అందించాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు సౌమ్యా వెంకట్‌రాంరెడ్డి, నాయకులు చంద్రలింగం, జెమినీ సురేశ్, మహిపాల్ పాల్గొన్నారు.

## కల్తీలేని నిత్యావసర వస్తువుల సేకరణే లక్ష్యం



సహకార సంఘ సమావేశంలో పాల్గొన్న నేతలు

యాలాల, జనవరి 4: దళారీ వ్యవస్థ లేకుండా ఉత్పత్తి దారుని నుంచి కల్తీలేని నిత్యావసర వస్తువు లను సేకరించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మున్నూరుకాపు సంఘ రాష్ట్ర అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ పురుషోత్తమ రావు అన్నారు. శనివారం తాండూరు పట్టణంలోని దుర్గా గ్రౌండ్‌లో మున్నూరు కాపు మహిళా పరస్పర సహాయ సహకార సంఘ సమావేశం పట్లోళ్ల బాల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రూ.100 కట్టి సభ్యత్వాన్ని పొందాలన్నారు. కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సతీశ్, నరేశ్, శ్యాంరెడ్డి, నరేందర్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీకి కంకల్ స్కూల్ విద్యార్థి ఎంపిక




విద్యార్థి ప్రకాశ్‌కు, గైడ్‌టీచర్‌కు బహుమతి అందజేస్తున్న అధికారులు

పూడూరు, జనవరి 4: పూడూరు మండలం కంకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎం. ప్రకాశ్ సాంఘిక శాస్త్రం జిల్లా స్థాయి పోటీ పరీక్షలో శనివారం ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో పరీక్ష అనంతరం సంబంధిత అధికారులతో గెలుపొందిన ఎం.పకాశ్, గైడ్ టీచర్ కె.చంద్రమోహన్‌తో కలిసి సంయుక్తంగా బహుమతిని స్వీకరించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం. పుష్పా ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. రాష్ట్ర స్థాయిలో సైతం మంచి ప్రతిభను కనబరిచి పాఠశాలకు, గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని పేర్కొన్నారు.

## దరఖాస్తు చేసుకోండి

పెద్దేముల్, జనవరి4: మండలంలోని గోట్లపల్లి గ్రామ ఆదర్శ పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరం అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమయ్యిందని ప్రిన్సిపాల్ గాయత్రి తెలిపారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లకు ప్రవేశాలు కోరుతున్నట్లు ఆమె తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఆన్‌లైన్‌లో దర ఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఈ నెల 6 నుంచి 28 లోపు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఏప్రిల్ 3 నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని, ఏప్రిల్ 13న ప్రవేశ పరీక్ష ఉంటుందని ఆయన వెల్లడించారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలన



దోమ, జనవరి 4: మండల పరిధిలోని గొడుగోనిపల్లిలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను శనివారం మండల అభివృద్ధి అధికారి మహేశ్‌బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పంచాయతీ కార్యదర్శులు ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీ సభ్యులు గ్రామాల్లోని కారోబార్‌ల సహకారంతో సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని ఎంపీడీవో మహేశ్‌బాబు కార్యదర్శులకు సూచించారు. అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి న్యాయం జరిగే విధంగా కార్యదర్శులు కృషి చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, గ్రామ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు

# బీసీల సంపూర్ణ మద్దతు

ఖైరతాబాద్, జనవరి 4: వర్గీకరణ ఉద్యమం రాజ్యాం గబద్ధమైంది..దానికి బీసీ సమాజం సంపూర్ణ మద్దతునిస్తుందని వక్తలు అన్నారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా బీసీ, ప్రజాస్వామిక మేధావుల సంఘీభావ రౌండ్ టేబుల్ సమావేశం తెలంగాణ క్రాంతిదళ్ అధ్యక్షుడు పృథ్వీరాజ్ అధ్యక్షతన నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సుదీర్ఘ పోరాటమని, ఎన్నో త్యాగాలు, పోరాటాల ఫలితంగా నేడు అది సాకారమయ్యే సమయం వచ్చిందన్నారు. మాలయేతర వర్గాలన్నీ వర్గీకరణకు మద్దతుగా నిలిచాయన్నారు. ప్రస్తుతం ఎస్సీ వర్గీకరణను మళ్లీ అడ్డుకుంటామని ఆ వర్గాలు చెబుతున్నాయని, ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా వర్గీకరణ అనేది ఆగదన్నారు. దేశంలోనే అత్యధిక శాతం ఉన్న బీసీలు నేడు వర్గీకరణను మద్దతుగా నిలువడం హర్షణీయమన్నారు. బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు మాట్లాడుతూ రాజ్యాంగం అందరికీ సమానమైన హక్కులు ఇచ్చిందని, ఎస్సీ, ఎస్టీలకు జనాభా ప్రాతిపదికన వారికి హక్కులను అందించాలని స్పష్టం చేసిందన్నారు. ఈ సమావేశంలో జస్టిస్ చంద్రకుమార్, ఫ్రొఫెసర్ తిరుమల రావు, ప్రొఫెసర్ తిరుమలి, ప్రొఫెసర్ మురళీమనోహర్, ప్రొఫెసర్ పీఎల్ విశ్వేశ్వర్ రావు, అరుణోదయ విమలక్క, బీసీ నాయకులు తెలంగాణ విఠల్, దేవళ్ల సమ్మయ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ



ఎమ్మెల్సీ కవితకు వినతిపత్రం అందజేస్తున్న గోషామహల్ పరిరక్షణ సమితి ప్రతినిధులు

## ఉస్మానియా దవాఖాన నిర్మించవద్దు

అబిడ్స్, జనవరి 4: గోషామహల్ పోలీస్ స్టేడియంలో ఉస్మానియా దవాఖాన నిర్మాణ నిర్ణయాన్ని ఉపసంహరించుకునేలా చూడాలని తమ పోరాటానికి మద్దతు తెలుపాలని గోషామహల్ పరిరక్షణ సమితి ప్రతినిధులు, స్థానికులతో కలిసి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గోషామహల్ పరిరక్షణ సమితి అధ్యక్షుడు ఆవుల వినోద్ యాదవ్, కోటిశైలేశ్ కురుమ మాట్లాడుతూ జనావాసాల మధ్య ఉస్మానియా దవాఖానను నిర్మించాలనుకుంటున్న ప్రభుత్వ నిర్ణయాన్ని పరిసర ప్రాంతాల బస్తీ వాసులంతా ముక్త కంఠంతో వ్యతిరేకిస్తున్నారన్నారు. ఉస్మానియా దవాఖానను నిర్మిస్తే జరిగే అనర్థాలను కవితకు వివరించారు. వినతి పత్రం సమర్పించిన వారిలో దత్తు, పశుపతి, వీరేందర్, కిరణ్, నరేశ్, రాజేశ్, నాగేశ్, గణేశ్, సల్మాన్, స్వప్న తదితరులు ఉన్నారు.

## దేశమంతా ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి

ఖైరతాబాద్, జనవరి 4 : బీజేపీ ప్రభుత్వం కేంద్రంలోనూ ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మామిడి సుదర్శన్ డిమాండ్ చేశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్గీకరణకు అనుకూలమని ప్రకటించిన బీజేపీ ప్రభుత్వం ప్రత్యేక కమిటీ వేయాలని, అందు కోసం జస్టిస్ ఉషా మెహ్రా ఇచ్చిన సూచనలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. దేశంలోని 33 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 1097 ఎస్సీ ఉపకులాలు ఉన్నాయని, వారందరికీ న్యాయం జరగాలంటే వర్గీకరణే మార్గమన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ జేఏసీ తెలంగాణ ఇన్‌చార్జి పులిగిల్ల బాలయ్య, మహిళా విభాగం జాతీయ అధ్యక్షురాలు జయ, రాష్ట్ర కో కన్వీనర్ బొట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాంబాల్ నాయక్

### గిరిజనులను విస్మరించిన

## కాంగ్రెస్ ప్రభుత్వం

ఖైరతాబాద్, జనవరి 4 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు గిరిజనులకు అనేక పథకాలను ప్రవేశపెడుతామని, వారి సంక్షేమానికి పాటుపడుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించిందని లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాంబాల్ నాయక్ విమర్శించారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 33 గిరిజన తెగలు, 33లక్షల గిరిజనులు ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి వారి ఓట్లే కీలకమయ్యాయని తెలిపారు. ట్రైకార్‌లో రూ.219 కోట్లు నిధులు సిద్ధంగా ఉన్నా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వద్ద ఫైల్ పెండింగ్‌లో ఉందని, వాటిని విడుదల చేయకుండా తాత్సారం చేస్తున్నారన్నారు. గిరిజనుల సంక్షేమాన్ని విస్మరిస్తే ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ అశోక్ నాయక్, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ధర్మనాయక్, శ్రీరాంనాయక్, తెలంగాణ గిరిజన సమాఖ్య అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అంజయ్య నాయక్, స్వరూప బాయి, తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లోకిని రాజు, కూతాడి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL DISTRICT JUDGE, RANGAREDDY DISTRICT, AT L.B. NAGAR**
C.M.A No. 128 OF 2023
BETWEEN:
**Smt. Fatima Irfan** ...Appellant/ Respondent No.17/ Defendant No.17
AND
**Smt. E. Narsamma @ E. Laxmi & 2 Others** ...Respondents/Petitioners/Plaintiffs
**Smt. Sonnaila Laxmi & 18 Others** ...Respondents/Respondents/Defendants
**NOTICE ISSUED TO - R12- SONNAILA SAMBHA SHIVUDU, R13 - SONNAILA SYAMALA, R15 – MANGALI SIRIAMAND, R16- MIRZA FIRASAT BAIG, R17- KANYA DEVI, R18 – G. VENKAT REDDY, R19 - M.PRABHU, R21 – HANUMANTH REDDY**
The appellant filed C.M.A No. 128 of 2023 before the Hon'ble III Additional District Judge, at Ranga Reddy District, At L.B. Nagar, seeking setting aside of the order of status quo granted by the Hon'ble Junior Civil Judge, Ranga Reddy District, At Chevella in I.A No. 149 of 2018 in O.S No. 66 of 2018 on dt: 21.11.2023 with respect to Suit Schedule Property.
When the matter was called on 27.12.2024, the Hon'ble court vide order dt. 27.12.2024 was pleased to permit substitute service in C.M.A No. 128 of 2023 and directed the appellant to issue notice against **R12- Sonnaila Sambha Shivudu, R13 - Sonnaila Shyamala, R15 - Mangali Siriamand, R16- Mirza Firasat Baig, R17- Kanya Devi, R18 - G. Venkat Reddy, R19 - M.Prabhu, R21 - Hanumanth Reddy**, by way of paper publication.
Please note that the above matter is coming for hearing, and your appearance in person or through an advocate on **31.01.2025**. If you fail to appear on the said date, the matter will be decided in your absence.
**KHAMAR KIRAN KANTAMNENI,**
**ADVOCATE**
**14 Law Chambers,**
2nd Floor, 8-2-320/A, Road No.14, Resham Bagh, Banjara Hills, Hyderabad – 500034. **Cell. No: +91 8886886895**

## ఎయిర్‌పోర్టులో 10 కే రన్



శంషాబాద్ ఎయిర్‌పోర్టులో నిర్వహించిన 5కే,10కే రన్‌లో పాల్గొన్న రన్నర్స్

శంషాబాద్ రూరల్, జనవరి 4: శంషాబాద్ ఎయిర్‌పోర్టులో శనివారం సాయంత్రం 5కే, 10 కే రన్ నిర్వహించారు. ఎయిర్‌పోర్టు సీఈవో ప్రదీప్ ఫణికర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఎంఆర్ హైదరాబాద్(శంషాబాద్) ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో నాల్గో ఎడిషన్‌లో 4300 మంది ఉత్సాహ భరితంగా పాల్గొన్నట్లు తెలిపారు. ఔత్సాహికలలో ఆరోగ్యం, ఫిట్‌నెస్ స్నేహసంబంధాన్ని పెంపొందించడానికి ప్రతి ఏడాది ఈ ఈవెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రన్‌లో 18 ఏండ్ల నుంచి 60 ఏండ్ల వయస్సు ఉన్నవారు పాల్గొని విజయవంతం చేశారని వివరించారు. రన్‌తో వినోదంతో పాటు ఆరోగ్యకరమైన ఫ్లాట్‌ఫాంను అందించినట్లు తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

### పారిశుద్ధ్య కార్మికులను

## పర్మినెంట్ చేయాలి

బండ్లగూడ,జనవరి 4: పారిశుద్ధ్య కార్మికులను ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేసి వారి వేతనాలను పెంచాలని శాసన మండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్ కోరారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద పారిశుద్ధ్య సిబ్బంది తమ సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో దర్నా నిర్వహించారు. విషయం తెలుసుకున్న స్వామి గౌడ్, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు రావుల కోళ్ల నాగరాజు,ప్రధాన కార్యదర్శి రాముడు యాదవ్ వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా స్వామిగౌడ్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మిలందరికి బీఆర్‌ఎస్ పార్టీ తరుపున తమ మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు డప్పు ప్రవీణ్, రుద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

SHRIRAM Finance
**వాహనములు అమ్మబడును**

| Veh.No. | Vehicle Description | YMF |
|---|---|---|
| TS10UB-1055 | HYUNDAI ACCENT-P | 2017 |
| TS06UB-9710 | MAHINDRA BOLERO MAXI TRUCK PLUS | 2017 |
| TS11ER-8776 | MARUTHI SWIFT DZIRE VDI DIESEL 5 SEATER | 2014 |
| AP10BB-3578 | TOYOTA INNOVA EURO 4 2.5 V DIESEL7 SEATER | 2012 |
| TS06UA-9562 | TAFE 241 | 2015 |
| AP35AF-2108 | TAVERA NEO LS BS3 DIESEL 7 Seater | 2016 |

పై వాహనాలు తేది 07-01-2025 నాడు వేలం వేయబడును
అడ్రస్: శ్రీరామ్ ఆటో మాల్ యార్డ్, భూత్పూర్, మహబూబ్‌నగర్
**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
మొదటి అంతస్తు, ఇంటి నం. 7-139, బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ దగ్గర,
పరిగి, వికారాబాద్ జిల్లా-501501. మొబైల్ నం. 9701338886